అర్హత పరీక్షకు గడువు పెంపు

మహబూబ్‌నగర్, జనవరి 14 : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష గడువును ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఆన్‌లైన్‌లో ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు గురుకుల ప్రవేశ అర్హత పరీక్ష రాసిఅ వకాశాన్నిసద్వి నియోగంచే సుకోవాలని సూచించారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, జనవరి 14 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాంరెడ్డిగూడెం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో ఆసక్తి ఉండి అర్హులైన విద్యార్థులు నిర్దేశిత వెబ్‌సైట్లు WWW.TSWRIS.AC.IN, HTTP:///TSSWREISJC.CGG.GOV.IN ద్వారాదర ఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

జడ్చర్లటౌన్, జనవరి 14 : మదర్ థెరిస్సా యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జడ్చర్లలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. హోరాహోరాగా కొనసాగిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు బహుమతులను ప్రదానం చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్‌ను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రమాద్, టోనీ, రాజ్‌కుమార్, సుశీల్, సన్నీ, ఎత్తం, సాగర్, శ్రీనివాస్, ఆదిత్య, చింటూ, లక్కీ, రూబెన్, పీఈటీలు జాన్సన్, విజయ్ ప్రసాద్, సందీప్, ప్రణీత్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ఊట్కూర్, జనవరి 14 : క్రీడలతో శరీర ధారుఢ్యం, మానసికోల్లాసం పెంపొందుతుందని సర్పంచ్ సులోచన, ఎంపీటీసీ సభ్యులు అనిత, షహనాజ్‌బేగం అన్నారు. సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని పగిడిమర్రిలో యువజన సభ్యులు తోహిత్, అశోక్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి అమీన్‌పూర్ జట్టుకు రూ.21వేలు, ద్వితీయ బహుమతి పడిగిమర్రి లగాన్ టీంకు రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుధాకర్‌రెడ్డి, భీంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి, జాఫర్ పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ టోర్నీలో రన్నర్‌గా జిల్లా జట్లు

రాష్ట్రస్థాయి టోర్నీలో రన్నర్‌గా నిలిచిన ఉమ్మడి జిల్లా బాలబాలికల జట్లు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 14 : నిజామాబాద్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 సాఫ్ట్‌బాల్ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో ఉమ్మడి జిల్లా బాలబాలికల జట్లు రన్నర్‌గా నిలిచాయి. జిల్లా జట్లు రన్నర్‌గా నిలువడంపై ఎస్‌జీఎఫ్ అండర్-19 సెక్రెటరీ పాపిరెడ్డి, సాఫ్ట్‌బాల్ ప్రతినిధులు రఘు, నాగరాజు, సాధిక్‌అలీఅ భినందించారు.

IN THE COURT OF THE JUDGE, FAMILY COURT- CUM - III ADDL DISTRICT JUDGE AT MAHABOOBNAGAR
Between:- G.W.O.P. No 14 of 2023
Smt. Cheerla Ravindramma ...Petitioner
And
(1) Avula Bala Swamy (2) Smt. Avula Anjamma
(3) To whomsoever it may concerned ...Respondents
TO
NOTICE
TO WHOM SO EVER IT MAY CONCERNED (RESPONDENT)
Take notice that the above GWOP filed by the Petitioner for appoint the petitioner as guardian of the minors namely **(1) Avula Prithvi Raj,** aged 12 years, **(2) Avula Revanth Sagar,** aged 10years, both S/o Avula Balaswamy, both are R/o H.No. 4-1219/B, Marthanda Nagar, Renuka Ellamma Temple, New Hafeezpet, Miyapur, Hyderabad, u/g of Petitioner to alienate the schedule land A and B Properties for the education expenses of minors herein and it is posted on 30-01-2024 for appearance of anybody person interested if any objection, in person or through an Advocate, in case failed to appear before this Hon'ble Court on 30-01-2024 at 10.30 AM, Petition will be decided on merits.
A-SCHEDULE OF PROPERTY
(I) The lands in Sy. No.18 U 2/2 (Old sy.No.18 U2), Sy.No.18 U3/2 (Old Sy.No.18 U3), Sy.No.18 U 1, Sy. No. 18 UU, and 171/1, total admeasuring extent of Ac.1-36 gts. situated at Vanamvaniguda village, Balanagar Mandal, Mahabubnagar District and
(II) The lands in Sy.No. 524 AA/2/1 (Old No. 524 AA/2) an extent of Ac 2-00 gts situated at Thoodukurthy village, Nagarkurnool Mandal, Nagarkurnool Dist., grand total **Ac.3-36 gts.**
B-SCHEDULE OF PROPERTY
(I) The lands in Sy.Nos. 17 A, 17 1/2, 17 LUU2, and 17 UU AA/2 total extent of Ac.2-03 gts situated at Vanamvaniguda village Balanagar Mandal, Mahabubnagar Dist.,
(II) The lands in Sy.No. 524 AA/2/2 (Old Sy.No. 524 AA/2), Sy.No. 62/2, total admeasuring extent of Ac.1-25 gts situated at Thoodukurthy village, Nagarkurnool mandal & Dist., grand total **Ac.3-28 gts.**
"By the order the Hon'ble Court"
Sd/- **Sri P. LAXMA REDDY** Advocate, Mahabubnagar. Cell: 96405 67778

అరుణాచలానికి ప్రత్యేక బస్సు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 14 : పౌర్ణమి సందర్భంగా మహబూబ్‌నగర్ డిపో నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు మహబూబ్‌నగర్ ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీ సాయంత్రం 4గంటలకు మహబూబ్‌నగర్ బస్టాండ్ నుంచి బయలు దేరుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాణిపాకం విఘ్నేశ్వరుడి దర్శనం, వెల్లూరులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం 24న రాత్రి 7గంటలకు అరుణాచలం చేరుకుంటుందని పేర్కొన్నారు. టూర్ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికీ రూ.3,300 ఉంటుందన్నారు. సమాచారం కోసం 9959226295 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బ్రహ్మోండోత్సవం

ఉమామహేశ్వరఆ లయం

అచ్చంపేటరూరల్, జనవరి 14 : మండలంలోని రంగాపూర్ పంచాయతీ పరిధిలో నల్లమల కొండలపై శ్రీశైల ఉత్తర ద్వారంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. నేటినుంచి 22వ తేదీ వరకు వారంపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతియేటా మకర సంక్రాంతి సందర్భంగా ఉత్తరాయణంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. 14న ఆదివారం సాయంత్రం 6గంటలకు మకర సంక్రాంతి జ్యోతి దర్శనం అనంతరం మంగళహారతి నిర్వహిస్తారు. 15న (సోమవారం) సాయంత్రం 6:30 గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠాపన, బలిహరణం, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడతారు. రాత్రి 8 గంటలకు అచ్చంపేట భ్రమరాంబ ఆలయంతో పాటు, వివిధ గ్రామాల నుంచి విద్యుత్ కాంతులతో ఏర్పాటు చేసిన ప్రభలు ఉమామహేశ్వరానికి వస్తాయి. రాత్రి 2గంటలకు స్వామి వారు ఉమామహేశ్వరం కొండపై నుంచి మంగళ వాయిద్యాలతో పల్లకీ సేవతో కొండ కింది భోగమహేశ్వరం చేరుకుంటారు. 16న (మంగళవారం) తెల్లవారుజామున నాలుగు గంటలకు పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం వేదమంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించి అదే రోజు రాత్రి 7గంటలకు స్వామిఅమ్మవార్లకు పల్లకీసేవ నిర్వహిస్తారు.

ఆలయంలో కొలువైనపా ర్వతీపరమేశ్వరులు

17న (బుధవారం) రాత్రి 7గంటలకు అశ్వవాహన సేవ, 18న గురువారం రాత్రి 7గంటలకు నందివాహన సేవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 16 నుంచి 22 వరకు జాతర సందర్భంగా ఉత్తరాయణ పుణ్యశాల స్నానాలు, పూజలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ఎంపీ రాములు, ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్ తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో కొండపైకి గ్రానైట్‌తో మెట్లు, ఆలయం ముందు పార్కింగ్ షెడ్డు, భక్తులకు నిత్యాన్నదాన సత్రం, భక్తులకు వసతిగృహాలు నిర్మించినట్లు చెప్పారు. జాతరకు భక్తుల తాకిడి అధికంగా ఉన్నందున 14 నుంచి 24వ తేదీ వరకు భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నామన్నారు. కొండపైకి ఎటువంటి వాహనాలకు ప్రవేశం లేదన్నారు. బోగ మహేశ్వరంలో నిలిపి బస్సులో భక్తులు కొండపైకి వెళ్లాలని సూచించారు.

కొండపైకి ప్రత్యేక బస్సులు..

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉమామహేశ్వరస్వామి కొండపైకి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ మురళీదుర్గాప్రసాద్ తెలిపారు. అచ్చంపేట ఆర్టీసీ బస్సులను భక్తుల సౌకర్యార్థం కొండపైకి నడపనున్నట్లు పేర్కొన్నారు.

- నేటి నుంచి ఉమామహేశ్వర స్వామి ఉత్సవాలు
- 22వ తేదీ వరకు కొనసాగనున్న జాతర
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు
- హాజరుకానున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

ఊట్కూర్, జనవరి 14 : సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. వివిధ మండలాల నుంచి క్రీడాకారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కోస్గి జట్టు ప్రథమ బహుమతి, నారాయణపేట జట్టు ద్వితీయ బహుమతులు గెలుపొందగా, విజేతలకు సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, మాజీ విండో చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రారంలో ఆకట్టుకున్న గ్రామీణక్రీడలు

రుద్రారంలో గుండును ఎత్తుతున్న యువకుడు

నవాబ్‌పేట, జనవరి 14 : మండలంలోని రుద్రారం గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆదివారం నిర్వహించిన గ్రామీణ క్రీడలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ట్రాక్టర్‌ను లాగడం, పెద్ద గుండురాయిని ఎత్తడం, కబడ్డీ, వాలీబాల్, కుర్చీ, స్లో బైక్, స్లో సైకిల్ ఆటల్లో గ్రామస్తులు, నాయకులు పాల్గొని వారి ప్రతిభను చాటారు. అలాగే మహిళలకు ముగ్గుల పోటీలు, కుర్చీ ఆట నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, నాయకులు మధుసూదన్‌రెడ్డి, కృష్ణగౌడ్, రాజశేఖర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, యాదయ్యగౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, లింగం, రాములు, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు

నర్వ, జనవరి 14 : మండలంలోని లంకాలలో ఆదివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల కు చెందిన 85మంది ట్రాక్టర్ డ్రైవర్లు పోటీల్లో పాల్గొన్నారు. మద్దూర్ మండలం బాపన్‌పల్లికి చెందిన జైపాల్ మొదటి బహుమతి గెలుపొందగా, ద్వితీయ బహుమతి లంకాల గ్రామానికి చెందిన కార్తీక్, తృతీయ బహుమతిని లంకాలకు చెందిన కిరణ్ గెలుపొందారు. కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

16న ఉమ్మడి జిల్లా కబడ్డీ టోర్నమెంట్

నర్వ, జనవరి 14 : మండలంలోని బెక్కర్‌పల్లిలో ఈనెల 16వ తేదీన సంక్రాంతి పండుగ, ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు గ్రామ యువకులు, నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు భోజనవసతి కల్పించడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.10,016, నాలుగో బహుమతి రూ.5,016, 5వ బహుమతి రూ.3వేలు, ఆరో బహుమతి రూ.2వేలు నగదును అందజేస్తామన్నారు. వివరాలకు 9908178583, 9963829263, 9704511828 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత

నర్వ, జనవరి 14 : మండలంలోని బెక్కర్‌పల్లిలో ఆదివారం పీడీఎస్ బియ్యం తరలిస్తున్న డీసీఎంను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు నర్వ ఎస్సై కురుమయ్య తెలిపారు. బెక్కర్‌పల్లిలో మినీ డీసీఎంలో రేషన్ బియ్యం లోడ్ చేస్తుండగా 50 క్వింటాళ్లు పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ ఆంజనేయులును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

క్షీరలింగేశ్వర స్వామి రథోత్సవం

కృష్ణ, జనవరి 14 : మండల కేంద్రలో వెలిసిన క్షీరలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు, ఆదివారం రథోత్సవాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో అలంకరించి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఉంచి ఊరేగించారు. బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పైజలు నిర్వహించారు.

18న పార్లమెంట్ సన్నాహక సమావేశం

- మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, జనవరి 14 : పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని తిరిగి బీఆర్ఎస్ కైవసం చేసుకునే దిశలో భాగంగా ఈనెల 18న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు, గ్రంథాలయ చైర్మన్, మున్సిపల్ చైర్‌పర్సన్, ఏఎంసీ చైర్మన్, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, పీఏసీసీఎస్, రైతుబంధు సమితి అధ్యక్షులు హాజరుకావాలని కోరారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

మరికల్, జనవరి 14 : క్రీడాల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ గోవర్ధన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యువక మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సూర్యమోహన్, హన్మిరెడ్డి, రాజేశ్, గొల్లకృష్ణయ్య, సూర్యప్రకాశ్, రాములు, నర్సింహులు, ముకుంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూటీ దగ్ధం

మూసాపేట, జనవరి 14 : హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు స్కూటీపై వెళ్తున్న యువకుడు కల్వర్టును ఢీకొట్టడంతో స్కూటీ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో యువకుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన కథనం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆదోనికి చెందిన యువకుడు రామకృష్ణ హైదరాబాద్‌లో ఓ పరిశ్రమలో పనిచేస్తున్నట్లు తెలిపారు. అతను స్కూటీపై హైదరాబాద్ నుంచి పండుగ కోసం ఆదోనికి ఆదివారం బయలుదేరాడు. మార్గమధ్యలో మూసాపేట మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామం దాటిన తర్వాత కల్వర్టును వేగంగా ఢీకొట్టాడు. దీంతో స్కూటీ డిక్కీ పగిలి అందులోని పెట్రోల్ లీకవడంతో నిప్పు అంటుకొని దగ్ధమైంది. ప్రమాదంలో రామకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన వాహనదారులు అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు.

రేషన్ బియ్యం పట్టివేత

నారాయణపేట టౌన్, జనవరి 14 : పట్టణంలోని సుభాష్‌రోడ్డులో హన్మంతు అనే వ్యక్తి ఇంట్లో పోలీసులు దాడులు నిర్వహించి 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని సుభాష్‌రోడ్డులో అప్పిరెడ్డిపల్లికి చెందిన హన్మంతు చుట్టుపక్కల ఇండ్ల నుంచి పీడీఎస్ బియ్యం సేకరించి తన ఇంట్లో నిల్వ ఉంచాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడులు నిర్వహించి బియ్యం స్వాధీనం చేసుకున్నారు. పంచనామా అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేస్తున్న నాయకులు

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత

నవాబ్‌పేట, జనవరి 14 : మండలంలోని ఇప్పటూర్ గ్రామ పంచాయతీ చౌటపల్లి గ్రామానికి చెందిన దుబ్బ వంశీ అనే విద్యార్థి వైద్య ఖర్చులకు గానూ ఆదివారం ఉపసర్పంచ్ రవికిరణ్, నాయకులు రూ.7లక్షల ఎల్‌వోసీని అందజేశారు. చౌటపల్లి గ్రామానికి చెందిన వంశీ కొంతకాలం నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయాన్ని ఉపసర్పంచ్ రవికిరణ్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. బాలుడి వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి ఎమ్మెల్యే రూ.7లక్షల మంజూరు చేయించారు. ఈ ఎల్‌వోసీ కాపీని గ్రామంలో బాలుడి తండ్రి చంద్రయ్యకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్‌గౌడ్, నర్సింహులు, యాదయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

కడుపులో కణతి తొలగింపు

కణతిని చూపుతున్న వైద్యులు

నారాయణపేట టౌన్, జనవరి 14 : పట్టణంలోని గీతా హాస్పిటల్ వైద్యులు మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి కడుపులో నుంచి క్యాన్సర్ కణతిని విజయవంతంగా తొలగించారు. మండలంలోని బైరంకొండకు చెందిన నర్సమ్మ కడుపులో కణతితో ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. ఆదివారం గీతా దవాఖానలో వైద్య నిపుణులు విశ్వనాథ్, క్యాన్సర్ సర్జన్ రాజ్‌కుమార్ ఆపరేషన్ నిర్వహించి 10కిలోల కణతిని తొలగించారు. శస్త్ర చికిత్సలో అనస్థీషియా వైద్యులు నీలవర్ణ, గీతా పాల్గొన్నారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులకు బాధితురాలి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా మెల్విన్‌జోన్స్ జయంతి

మక్తల్ అర్బన్, జనవరి 14 : లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు ఆదివారం పట్టణంలో నిర్వహించారు. మక్తల్ క్లబ్ అధ్యక్షుడు అంబదాస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యాంజనేయులు సహకారంతో ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శరణ్య, కర్నిస్వామి, డీవీ చారి పాల్గొన్నారు.

కాకర్లపహాడ్‌లో చోరీ

నవాబ్‌పేట, జనవరి14ః మండలంలోని కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన కోమటి సత్యనారాయణ ఇంట్లో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి రూ.2లక్షల నగదు అపహరించుకుపోయారు. బాధితుడు కథనం మేరకు సత్యనారాయణ తమ కుటుంబ సభ్యులు ఇటీవల ఇంటికి తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లగా దొంగలు అర్ధరాత్రి ఇంటి తాళాలు బద్దలు కొట్టి ఇంట్లో ఉన్న రూ.2లక్షల నగదును తీసుకెళ్లారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏఎస్సై ఆనంద్ ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

అంగరంగ వైభవంగా గోదాదేవి కల్యాణం

పాలమూరు, జనవరి 14 : జిల్లా కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో, టీడీ గుట్టలోని తిరుమలనాథస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవి కల్యాణాన్ని నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి పల్లకీసేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మల్లయ్యస్వామి జల్దిబిందె ఊరేగింపు

నారాయణపేట రూరల్, జనవరి 14 : మండలంలోని అప్పక్‌పల్లిలో ఆదివారం సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మల్లయ్యస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. గ్రామ పురవీధుల గుండా భజన, మేళతాళాలతో జల్దిబిందె ఊరేగింపు చేపట్టారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం రెట్టపట్ల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అలాగే జాజాపూర్‌లో కురుమ కులస్తులు గ్రామ పురవీధుల గుండ జల్దిబిందె ఊరేగింపు, పల్లకీసేవ నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పూజ

మూసాపేట, జనవరి 14 : మండల కేంద్రంలోని సంకల్ప సిద్ధి అయ్యప్ప హరిహర క్షేత్రంలో ఆదివారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు, సంకలమద్ది, నిజాలాపూర్, అడ్డాకుల, వేముల, తుంకినీపూర్, కొమిరెడ్డిపల్లి తదితర గ్రామాలకు చెందిన అయ్యప్ప

దేవరకద్రరూ రల్ : కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భక్తులు ఇరుముడులు కట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, భజనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గురుస్వామి కాశీనాథ్, శ్రీనివాసులు, విశ్వేశ్వర్, రాజుగౌడ్, లక్ష్మణ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కురుమూర్తి స్వామి ఆలయంలో..

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), జనవరి 14 : కురుమూర్తి స్వామి వారి ఆలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని అమ్మాపూర్ సమీపంలో సప్తగిరుల్లో కొలువైన వేంకటేశ్వరస్వామి ప్రతిరూపమైన కురుమూర్తిస్వామి ఆలయ ప్రాంగణంలో ధనుర్మాసంలో భాగంగా గోదాదేవి కల్యాణం నిర్వహించారు. అనంతరం పల్లకీసేవ చేపట్టారు.

ఘనంగా భోగి పండుగ

జడ్చర్ల/రాజాపూర్, జనవరి 14 : జడ్చర్ల నియోజకవర్గంలో భోగి పండుగను ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. మొదటి రోజు భోగి రోజున ప్రజలు తెల్లవారుజామునే లేచి ఇండ్ల ముంగిట భోగిమంటలు వేసి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇండ్ల ముంగిట్ల కల్లాపిచల్లి వివిధ రకాల రంగుల ముగ్గులను వేసి సుందరంగా అలంకరించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ గాలిపటాల ను ఎగురవేశారు. రెండో రోజు సోమవారం మకర సంక్రాంతి సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని పెద్దగుట్టపై గల చెన్నకేశస్వామికి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా పెద్దగుట్ట చుట్టూ శకటోత్సవం(బండ్లు) నిర్వహిస్తారు. సంక్రాంతి సందర్భంగా మొదటిరోజు భోగిని పురస్కరించుకుని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాజాపూర్ మండల ప్రజలు భోగి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు ఇండ్ల ముంగిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి పూలతో గొబ్బెమ్మలను అలంకరించారు.

సుఖసంతోషాలతో జీవించాలి

మహబూబ్‌నగర్, జనవరి 14 : ప్రజలు సుఖసంతోషాలతో ఎల్లవేళలా జీవించాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ రవినాయక్ ఆదివారం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంతోషంగా సంక్రాం తి వేడుకలను నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, జనవరి14 : సంక్రాంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ప్రజలు భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. గొబ్బెమ్మలు తయారు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. చిన్నపొర్లలో భోగి మంటలను వెలిగించి జానపద నృత్యాలతో ఆకట్టుకున్నారు. కురుమ యాదవులు తమ కుల దైవం కర్ణాటక రాష్ట్రంలో వెలసిన మైలాపురం మల్లన్నస్వామిని దర్శించుకునేందుకు మేళతాళాలతో తరలివెళ్లారు.

నర్వ,కృష్ణ మండలాల్లో..

నర్వ/కృష్ణ, జనవ